మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి
తెలుగు దినపత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :253 సోమవారం జులై 6 2026, పేజీలు - 4 వెల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# కోడ్ లేకుండా కదలని ఫైళ్లు బ్రోకర్ల హవా...
# సంగారెడ్డి జిల్లా కంది రవాణా శాఖ కార్యాలయంలో

- అవినీతికి 'కేరాఫ్ అడ్రస్'గా మారిన సంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కార్యాలయం
- 'కోడ్' లేకుండా కదలని ఫైళ్లు.. బ్రోకర్ల హవా
- సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి, రవాణా శాఖ (ఆర్టీఏ)
- కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందన్న తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.?
- ఈ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలు వెలుగులోకి వచ్చాయి.!
- 'కోడ్' ఉంటేనే పని.. లేకుంటే ఫైల్ పక్కకు !
- ప్రతి ఫైల్‌కు ఒక కోడ్, ప్రతి పనికి ఒక రేటు అనే విధానం ఇక్కడ అమలులో ఉందని వాహనదారులు ఆరోపిస్తున్నారు?






(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం సంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా:దరఖాస్తు ముందు భాగంలోని వివరాలు చూడకుండా, వెనుక భాగంలో రాసిన 'కోడ్ నెంబర్' ఆధారంగానే ఫైలు భవిష్యత్తు ఆధారపడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?సరైన కోడ్ ఉంటే పని చకచకా పూర్తవుతుందని, కోడ్ లేకపోతే ఎన్ని రోజులు తిరిగినా ఫలితం శూన్యమని, ఫైళ్లు కార్యాలయంలోనే మూలన పడిపోతున్నాయని బాధితులు చెబుతున్నారు.?ఇక్కడ కోడ్‌కు ఉన్న విలువ మనిషికి లేదు" అని వారు విమర్శిస్తున్నారు.!బ్రోకర్ చెప్పిందే వేదంఆర్టీఏ కార్యాలయానికి నేరుగా వెళ్లే దరఖాస్తుదారులను అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.!"మీ బ్రోకర్ ఎవరు?" అని కౌంటర్ ఉద్యోగులు ప్రశ్నించి, ఆ బ్రోకర్




పేరును కోడ్ రూపంలో దరఖాస్తు వెనుక రాయాలని సూచిస్తు న్నారని సమాచారం ? బ్రోకర్ లేకుండా వచ్చామని చెబితే దరఖాస్తును ఏదో ఒక కారణంతో పక్కన పెడుతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు.!

**నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారా?**డ్రైవింగ్ సరిగా రాకపోయినా, వాహనం లేకపోయినా సైతం టూ వీలర్, ఫోర్ వీలర్, హెవీ వెహికల్ లైసెన్సులు బ్రోకర్ల ద్వారా సులభంగా జారీ అవుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.! బ్రోకర్లు డిమాండ్ చేసిన ఫీజు చెల్లిస్తే నిబంధనలు పక్కన పెట్టి పనులు పూర్తి చేస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు.?అక్రమ వసూళ్లకు అడ్డారవాణా శాఖ కార్యాలయ పరిసరాల్లో ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని, వాహనాల ఇంజన్, ఛాయిస్ నంబర్లను పెన్సిల్‌తో రాసుకుంటూ అక్రమంగా పనులు చక్కబెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి.! డబ్బులు ఇస్తేనే పనులు త్వరగా పూర్తవుతాయన్నది బహిరంగ రహస్యంగా మారిందని సమాచారం.!'వాహన తనిఖీ' పేరుతో డాక్యుమెంట్లు లేవంటూ వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఈ అక్రమ వసూళ్లు రోజుకు వేల రూపాయలకు చేరుతున్నాయని ప్రచారం జరుగుతోంది.!**ఓవర్‌లోడ్ లారీలకు "మామూళ్లు**"జిల్లాలో ఇసుక, గ్రానైట్ రవాణా చేసే లారీలు ఓవర్‌లోడ్‌తో తిరుగుతున్నా తనిఖీలు కేవలం పేరుకే పరిమితమవుతున్నాయని విమర్శలు ఉన్నాయి.! లారీ



యజమానుల నుంచి నెలవారీ మామూళ్లు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు అధికార వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారాయి.!**ఏళ్లు మారినా తీరు మారలేదు...**ఒకే కార్యాలయంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు పాతుకుపోయి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి !జిల్లా రవాణా శాఖ అధికారి (డి.టి.ఓ) డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ (ఎం .వి .ఐ) మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ల కనుసన్నల్లోనే ఈ వ్యవహారం సాగుతోందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**సమగ్ర విచారణ జరపాలి** ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, ఏసీబీ, విజిలెన్స్ అధికారులతో రవాణా శాఖ కార్యాలయంలోని అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



మన ప్రజా ప్రతినిధి

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455


తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :253 సోమవారం జులై 6 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# పనిఒత్తిడితో వైద్యుల్లో మానసిక సంక్షోభం



- ఆత్మహత్య ఆలోచనలు చేస్తున్న 16.9 శాతం రెసిడెంట్ డాక్టర్లు
- ఫైమా సర్వేలో ఆందోళనకర అంశాలు వెల్లడి
- తక్షణ సంస్కరణలు అవసరమని నిపుణుల సూచన

జులై 5 (మనప్రజాప్రతినిధి): ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే రెసిడెంట్ వైద్యులు తీవ్ర పనిభారం, మానసిక ఒత్తిడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాజా సర్వే వెల్లడించింది. దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో పలువురు వైద్యులు తీవ్రమైన ఒత్తిడి, నిద్రలేమి, అధిక పనిగంటల కారణంగా తీవ్ర మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తేలింది. కొందరిలో ఆత్మహత్య ఆలోచనలు కూడా ఉన్నాయని నివేదిక పేర్కొనడం ఆందోళన కలిగిస్తోంది. ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ (ఫైమా) 'రివ్యూ మెడికల్ సిస్టమ్ 2.0' పేరుతో దేశంలోని 28 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1,260 మంది రెసిడెంట్ వైద్యుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఈ సర్వే నిర్వహించింది.సర్వే ప్రకారం 87.5 శాతం మంది వైద్యులు 2

## ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్

- బంకిపూర్ ఉపఎన్నికలో పోటీ
- ప్రత్యక్ష రాజకీయాలకు శ్రీకారం
- బీజేపీ కంచుకోటలో ఆసక్తికర పోరు



2

## వాయుగుండం ప్రభావం... భారీ వర్షాల హెచ్చరిక

-ఒడిశా తీరం వైపు వాయుగుండం

-తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

-మత్స్యకారులకు సముద్రయాన నిషేధం



2

## దొంగ పెన్షన్లకు చెక్.. లక్ష మంది అనర్హుల తొలగింపు

- లైఫ్ అథెంటికేషన్‌తో భారీ అక్రమాలు బట్టబయలు
- ప్రజాధనానికి రక్షణ.. అర్హులకు కొత్త అవకాశం
- మరో 3 లక్షల మందికి సామాజిక భద్రత లక్ష్యం



2

## వృద్ధురాలిని బావిలోకి తోసేసిన... డిగ్రీ విద్యార్థి అరెస్ట్




- రుణాల ఒత్తిడితో దొంగతనానికి పథకం
- నగలు దోచుకుని హత్యాయత్నం చేసిన యువకుడు
- సీసీటీవీ, ర్యాపిడో వివరాలతో నిందితుడి అరెస్ట్

2

## కాళేశ్వరం వద్ద బీఆర్ఎస్ ఆందోళన



- కాళేశ్వరం వద్ద బీఆర్ఎస్ ఆందోళన
- కన్నెపల్లి పంప్‌హౌస్‌కు కేటీఆర్ బృందం
- కంచెలు దాటి పంప్‌హౌస్‌కు చేరుకున్న నేతలు
- ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన కేటీఆర్
- భారీ సంఖ్యలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

2

## ప్రకాశ్ రాజ్‌పై చర్యలు తీసుకోవాలి

-అరెస్టు చేయాలని బీజేపీ డిమాండ్

-సుమోటో కేసు నమోదు చేయాలని విష్ణువర్ధన్ రెడ్డి విజ్ఞప్తి

-ఏపీకి వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయన్న ఆరోపణ

ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ చేపట్టాలని డిమాండ్

3

## కుప్పంలో ఆధునిక పౌల్ట్రీ ఫారంకు శ్రీకారం

-రైతులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి

-పర్యావరణ నియంత్రిత పౌల్ట్రీ షెడ్ ప్రారంభం

-సాంకేతికతతో కోళ్ల పెంపకంపై పరిశీలన

-ఉత్పత్తి పెంపుతో రైతుల ఆదాయం లక్ష్యమని సీఎం

3

# ఎన్నికల బరిలోకి ప్రశాంత్ కిశోర్

మెదటి పేజీ తరువాయి



పాట్నా, జులై 5(మనప్రజాప్రతినిధి): ఎన్నికల వ్యూహకర్తగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారు. బీహార్‌లోని బంకిపూర్ అసెంబ్లీ ఉపఎన్నికలో ఆయన పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు జన్ సురాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతి అధికారికంగా ప్రకటించారు. దీంతో ప్రశాంత్ కిశోర్ రాజకీయ అరంగేట్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. బంకిపూర్ అసెంబ్లీ స్థానం బీజేపీకి దశాబ్దాలుగా కంచుకోటగా కొనసాగుతోంది. ఈ స్థానం నుంచి గెలిచిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజ్యసభకు ఎన్నిక కావడంతో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయగా ఉపఎన్నిక అనివార్యమైంది. జులై 30న పోలింగ్, ఆగస్టు 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ సందర్భంగా ప్రశాంత్ కిశోర్ మాట్లాడుతూ బంకిపూర్ ఉపఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నామని తెలిపారు. బీహార్‌లో ప్రత్యామ్నాయ రాజకీయాలకు ఈ ఎన్నిక కీలకమని పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా జన్ సురాజ్ ఉద్యమమే తన జీవిత లక్ష్యంగా మారిందని, బీహార్‌లో మార్పు తీసుకురావాలన్న సంకల్పంతోనే ఎన్నికల బరిలోకి దిగుతున్నానని చెప్పారు. తనపై విశ్వాసం ఉంచిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రశాంత్ కిశోర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో బంకిపూర్‌లో విజయం సాధించి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉపఎన్నికలో ప్రశాంత్ కిశోర్‌కు మద్దతు ఇస్తామని కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. మరోవైపు బీజేపీ కంచుకోటగా ఉన్న బంకిపూర్‌లో జన్ సురాజ్ అభ్యర్థిత్వం ఎన్నికల పోరును మరింత ఆసక్తికరంగా మార్చింది. ఇతర ప్రతిపక్ష పార్టీల వైఖరిపై కూడా రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

# పనిఒత్తిడితో వైద్యుల్లో మానసిక సంక్షోభం

మెదటి పేజీ తరువాయి



తీవ్రమైన మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్లు వెల్లడైంది. 87.8 శాతం మంది నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటుండగా, 61.8 శాతం మంది వరుసగా 36 గంటల పాటు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్యూటీ పూర్తయిన తర్వాత కూడా 63.7 శాతం మందికి సరైన విశ్రాంతి లభించడం లేదని సర్వే పేర్కొంది. పనిఒత్తిడి కారణంగా 54.4 శాతం మంది తమ పీజీ రెసిడెన్సీని మధ్యలోనే వదిలివేయాలని ఆలోచిస్తున్నట్లు వెల్లడైంది. మరింత ఆందోళనకరంగా 16.9 శాతం మంది ఆత్మహత్య ఆలోచనలు చేస్తున్నట్లు సర్వేలో పేర్కొన్నారు. అలాగే 69.1 శాతం మంది పనిభారం అధికంగా ఉందని చెప్పారు. 46.7 శాతం మంది వారానికి 80 గంటలు, 20.3 శాతం మంది వారానికి 100 గంటలకు పైగా విధులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యరంగంలో సిబ్బంది కొరత, మానసిక ఆరోగ్యానికి తగిన సహాయక వ్యవస్థ లేకపోవడం, ఉపకారవేతనాల చెల్లింపులో జాప్యం, బాండ్ నిబంధనలు, అధిక పనిభారం వల్ల వైద్య విద్యపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని సర్వే వివరించింది. ఈ నేపథ్యంలో రెసిడెంట్ వైద్యుల పనివేళలపై జాతీయ స్థాయిలో సంస్కరణలు చేపట్టాలని ఫైమా సూచించింది. వరుసగా సుదీర్ఘ డ్యూటీలు కాకుండా విధుల అనంతరం తప్పనిసరిగా విశ్రాంతి కల్పించాలని, ఖాళీలను భర్తీ చేసి వైద్యుల కొరతను తగ్గించాలని కోరింది. ప్రతి వైద్య కళాశాలలో మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉంచాలని, దేశవ్యాప్తంగా ఏకరీతి ఉపకారవేతన విధానాన్ని అమలు చేయాలని, బాండ్ విధానంలో మార్పులు తీసుకురావాలని సిఫారసు చేసింది. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందాలంటే ముందు వైద్యుల సంక్షేమం, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని సర్వే స్పష్టం చేసింది. రెసిడెంట్ వైద్యుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యవసరంగా పరిష్కరించాలని ఫైమా విజ్ఞప్తి చేసింది.

# దొంగ పెన్షన్లకు చెక్.. లక్ష మంది అనర్హుల తొలగింపు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జులై 5 (మనప్రజాప్రతినిధి): తెలంగాణలో సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ వ్యవస్థలో భారీ ప్రక్షాళనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అర్హులైన నిరుపేదలకు మాత్రమే సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందికి పైగా అనర్హులు పెన్షన్లు పొందుతున్నట్లు గుర్తించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో అనర్హుల పేర్లను లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించి, నిజమైన అర్హులకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ప్రత్యేక తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, కొన్నేళ్ల క్రితమే మరణించిన లబ్ధిదారుల పేర్లు కూడా జాబితాల్లో కొనసాగుతున్నట్లు అధికారులు గుర్తించారు. మరణించిన వారి పేర్లను తొలగించకుండా కొందరు అక్రమంగా ప్రతి నెలా పెన్షన్ నగదును పొందుతున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో బయటపడింది. ఈ వ్యవహారం ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టాన్ని కలిగిస్తోందని అధికారులు పేర్కొన్నారు. ఈ అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతను వినియోగించింది. రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులకు తప్పనిసరిగా 'లైఫ్ అథెంటికేషన్' ప్రక్రియ అమలు చేయడంతో జీవించి ఉన్న లబ్ధిదారులు, మరణించిన వారి వివరాలు, ఇతర అనర్హుల సమాచారం స్పష్టంగా గుర్తించే అవకాశం లభించింది. ఈ డిజిటల్ ధ్రువీకరణతో దొంగ పెన్షన్ల వ్యవహారం బయటపడగా, వెంటనే చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. గుర్తించిన లక్ష మంది అనర్హుల పేర్లను శాశ్వతంగా జాబితా నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. ఈ చర్యతో ప్రతి నెలా ప్రభుత్వ ఖజానా నుంచి వృథాగా వెళ్తున్న కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా కానుందని అధికారులు భావిస్తున్నారు. సామాజిక భద్రతా పథకాలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా పారదర్శక వ్యవస్థను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటున్నారు. అనర్హుల తొలగింపుతో మిగిలే నిధులను నిజమైన లబ్ధిదారులకు మళ్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే రెండు లక్షల మంది కొత్త అర్హులకు పెన్షన్లు మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతుండగా, తాజాగా తొలగించిన అనర్హుల స్థానంలో మరో లక్ష మంది అర్హులను ఎంపిక చేయనున్నట్లు సమాచారం. దీంతో మొత్తం మూడు లక్షల మంది కొత్త లబ్ధిదారులకు సామాజిక భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందుకు అవసరమైన నిధుల సమీకరణ, బడ్జెట్ కేటాయింపులపై ఆర్థిక శాఖ కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ చర్యలతో వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు తదితర అర్హుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గ్రామ, వార్డు స్థాయిలో అర్హుల గుర్తింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుండగా, తుది జాబితాను త్వరలో విడుదల చేసి కొత్త పెన్షన్ల పంపిణీ ప్రారంభించే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన అర్హులకు చేరేలా ప్రభుత్వం చేపట్టిన ప్రక్షాళన కీలక ముందడుగుగా మారనుంది.

# వాయుగుండం ప్రభావం... భారీ వర్షాల హెచ్చరిక

మెదటి పేజీ తరువాయి

జులై 5 (మనప్రజాప్రతినిధి): వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఈ వ్యవస్థ ఒడిశాలోని బాలాసోర్‌కు దక్షిణఆగ్నేయ దిశలో కేంద్రీకృతమై ఉందని, రానున్న 24 గంటల్లో ఉత్తర ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. దీని ప్రభావంతో ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. వాతావరణ శాఖ అంచనా ప్రకారం వాయుగుండం పశ్చిమవాయువ్య దిశగా కదులుతూ బాలాసోర్ సమీపంలో చాంద్‌బలిదిఘా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉంది. అనంతరం ఉత్తర ఒడిశా, ఉత్తర ఛత్తీస్‌గఢ్ వైపు పయనించనుందని పేర్కొంది. దీని ప్రభావంతో అనేక ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు స్థానిక అధికారుల సూచనలను పాటించాలని సూచించారు. సముద్ర తీర ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించింది. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే సురక్షితంగా తీరానికి చేరుకోవాలని కోరింది. వర్షాల కారణంగా ఒడిశాలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ అధికారులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక యంత్రాంగం జారీ చేసే హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ తీగలు, వరద ప్రవాహాలు, నీటితో నిండిన రహదారుల వద్ద జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేకుండా బయటకు వెళ్లకపోవడం మంచిదని సూచించారు



# కాళేశ్వరం వద్ద బీఆర్ఎస్ ఆందోళన

మెదటి పేజీ తరువాయి

జయశంకర్ భూపాలపల్లి, జులై 5 (మనప్రజాప్రతినిధి): కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై బీఆర్ఎస్ తన నిరసనను మరింత ఉధృతం చేసింది. ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నేతృత్వంలోని పార్టీ బృందం కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించింది. పోలీసులు ఏర్పాటు చేసిన కంచెలను దాటి పంప్‌హౌస్‌కు చేరుకున్న కేటీఆర్, అక్కడి పరిస్థితులను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా సముద్రంలో కలుస్తుండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి జీవనాడిగా నిలిచేలా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందన్నారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సాంకేతిక సమస్యలను సకాలంలో పరిష్కరించకుండా రైతులకు సాగునీరు అందించే అవకాశాలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. కాళేశ్వరం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును రాజకీయాలకు వేదికగా మార్చడం సరికాదని అన్నారు. వృథాగా పోతున్న నీటి వద్దనే నిలబడి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరిస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. కాళేశ్వరం బ్యారేజీలు, పంప్‌హౌస్‌ల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతుల ప్రయోజనాల కంటే రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్టును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, దానిని విస్మరించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారి, మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, గంగుల కమలాకర్, సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్‌తో పాటు పలువురు మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిరక్షణ కోసం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యాయి. పంప్‌హౌస్ పరిసరాల్లో భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోవడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు విస్తృతంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. నాయకుల పర్యటన ప్రశాంతంగా ముగిసేలా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కేటీఆర్ పర్యటనను పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు కాళేశ్వరం ప్రాజెక్టు పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశమని, దీనిపై తమ పోరాటం కొనసాగుతుందని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులు, నిర్వహణపై స్పష్టమైన కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజాధనంతో నిర్మించిన ఈ భారీ ప్రాజెక్టును సమర్థవంతంగా వినియోగించడమే రాష్ట్ర ప్రయోజనమని పేర్కొన్నారు.



# వృద్ధురాలిని బావిలోకి తోసేసిన...డిగ్రీ విద్యార్థి అరెస్ట్

మెదటి పేజీ తరువాయి



జగిత్యాల, జులై 5 (మన ప్రజా ప్రతినిధి) : ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌లకు బానిసైన ఓ డిగ్రీ విద్యార్థి డబ్బు కోసం దారుణానికి ఒడిగట్టాడు. పని ఇప్పిస్తానని నమ్మించి ఓ వృద్ధురాలిని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమె వద్ద ఉన్న బంగారం, వెండి నగలు దోచుకుని అనంతరం బావిలోకి తోసేసిన ఘటన జగిత్యాల జిల్లాలో కలకలం రేపింది. సీసీటీవీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాల సహాయంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కేసును ఛేదించారు. పోలీసుల వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లా గుల్లపేట గ్రామానికి చెందిన దమ్మ దినేష్ రెడ్డి (21) కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌లకు బానిసైన అతడు దాదాపు రూ.4 లక్షలు నష్టపోయాడు. దీంతో లోన్ యాప్‌ల ద్వారా అప్పులు తీసుకోగా, వాటిని వెంటనే చెల్లించాలని నిర్వాహకులు తీవ్ర ఒత్తిడి తీసుకురావడంతో డబ్బు కోసం దొంగతనానికి పథకం రచించాడు. ఈ నెల 1న కూలి పనుల కోసం లేబర్ అడ్డా వద్ద నిలబడి ఉన్న గంగాధర లక్ష్మి అనే వృద్ధురాలి వద్దకు వెళ్లిన దినేష్ రెడ్డి, పని ఇప్పిస్తానని నమ్మించి నసుల్తాపూర్ శివారులోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమె వద్ద ఉన్న అర తులం బంగారం, సుమారు 20 గ్రాముల వెండి ఆభరణాలను బలవంతంగా లాక్కొని, అనంతరం ఆధారాలు లేకుండా చేయాలనే ఉద్దేశంతో వృద్ధురాలిని బావిలోకి తోసి అక్కడి నుంచి పరారయ్యాడు. బావిలో పడిపోయిన వృద్ధురాలు తీవ్ర గాయాలతో సుమారు 21 గంటలపాటు ప్రాణాలతో పోరాడింది. మరుసటి రోజు ఉదయం స్థానిక గ్రామస్తులు ఆమె అరుపులు విని బావి వద్దకు చేరుకుని బయటకు తీశారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతున్నట్లు సమాచారం. ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలించారు. నిందితుడు ఉపయోగించిన ర్యాపిడో బుకింగ్‌కు సంబంధించిన ఫోన్ నంబర్‌ను గుర్తించి సాంకేతిక ఆధారాలతో కరీంనగర్ అమరవీరుల స్తూపం సమీపంలో అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించిన నిందితుడు దోచుకున్న బంగారాన్ని టవర్ సర్కిల్ వద్ద వేణు మనోహరాచారి అనే బంగారం వ్యాపారికి విక్రయించి రూ.30 వేల నగదు తీసుకున్నట్లు వెల్లడించాడు. నిందితుడితో పాటు దొంగిలించిన బంగారాన్ని కొనుగోలు చేసిన వ్యాపారిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, గేమింగ్ వ్యసనం యువతను నేరాల బాట పట్టిస్తున్నాయని ఈ ఘటన మరోసారి స్పష్టం చేస్తోందని పోలీసులు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని, యువత అక్రమ బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# ప్రకాశ్ రాజ్‌పై చర్యలు తీసుకోవాలి




అమరావతి, జులై 5 (మనప్రజాప్రతినిధి): నటుడు ప్రకాశ్ రాజ్‌పై తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఉపాధ్యక్షుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయనపై సుమోటోగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించిన విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం కలిగించేలా కొందరు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, హిందూ ధర్మం, శ్రీరాముడు, సీతాదేవిపై కొందరు అవమానకర వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అదే సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలు సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా తెలంగాణ కేంద్రంగా కొందరు కుట్రలు పన్నుతున్నారని విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో అస్థిరత సృష్టించడమే లక్ష్యంగా కొందరు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ తరహా చర్యల వెనుక ఉన్న వ్యక్తులు, సంస్థలను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి సమగ్ర విచారణ నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సామాజిక విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరించిన వారెవ్వరినీ ఉపేక్షించరాదని, చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని ప్రభుత్వం పాటించాలని సూచించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్యలపై కఠిన వైఖరి అవలంబించాలని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్న విష్ణువర్ధన్ రెడ్డి, కుట్రలకు సహకరిస్తున్న వారిని కూడా గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై నిఘా మరింత పెంచాలని సూచించారు. అయితే ఈ వ్యవహారంపై ప్రభుత్వం లేదా ప్రకాశ్ రాజ్ నుంచి అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది. విష్ణువర్ధన్ రెడ్డి చేసిన ఆరోపణలు, డిమాండ్లపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. కేసు నమోదు, తదుపరి చర్యలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది

# కుప్పంలో ఆధునిక పౌల్ట్రీ ఫారంకు శ్రీకారం




కుప్పం, జులై 5 (మనప్రజాప్రతినిధి): కుప్పం పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన పర్యావరణ నియంత్రిత పౌల్ట్రీ ఫారంను ప్రారంభించారు. అనంతరం ఎన్విరాన్‌మెంటల్ కంట్రోల్డ్ పౌల్ట్రీ షెడ్‌ను సందర్శించి అక్కడ అమలు చేస్తున్న ఆధునిక విధానాలను పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి కోళ్ల పెంపకంలో కొత్త సాంకేతికత వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ముఖ్యమంత్రికి పౌల్ట్రీ షెడ్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవస్థలను వివరించారు. ఉష్ణోగ్రత, తేమ, గాలి ప్రసరణ, వెలుతురు వంటి అంశాలను పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానంతో నియంత్రించడం ద్వారా కోళ్లకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తున్నామని తెలిపారు. దీంతో కోళ్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఉత్పత్తి సామర్థ్యం కూడా గణనీయంగా పెరుగుతోందని వివరించారు. పర్యావరణ నియంత్రిత షెడ్ల ద్వారా గుడ్ల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తి పెరగడమే కాకుండా కోళ్ల మరణాల శాతం కూడా గణనీయంగా తగ్గుతోందని రైతులు వెల్లడించారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే ఈ విధానం ద్వారా నిర్వహణ ఖర్చులు తగ్గడంతో పాటు రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతుల వివరణలను ఆసక్తిగా విన్న ముఖ్యమంత్రి, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో కూడా ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పౌల్ట్రీ రంగంలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని సూచించారు. రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని మరింత అభివృద్ధి చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఆధునిక సాంకేతికతతో కూడిన పౌల్ట్రీ ఫారాల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తూ రైతులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పౌల్ట్రీ రైతులు పాల్గొన్నారు. ఆధునిక పద్ధతులతో కోళ్ల పెంపకాన్ని విస్తరించడం ద్వారా రాష్ట్ర పౌల్ట్రీ రంగం మరింత అభివృద్ధి చెందడంతో పాటు రైతుల ఆదాయం పెరిగే దిశగా ఈ తరహా ప్రాజెక్టులు కీలకపాత్ర పోషిస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# పోతిరెడ్డిపల్లి గ్రామ విజయ డైరీ సొసైటీ చైర్మన్ ను సన్మానించిన సర్పంచ్ మెడబోయిన కుమార్




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ,చేర్యాల, జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామం లో విజయ డెయిరీ సొసైటీ ఎన్నికల్లో సభ్యుల సమక్షం లో నూతన కొలువు దీరిన పాలక వర్గం నూతన డైరెక్టర్ లు అందరూ కల్సి ఏకగ్రీవంగా పెంబర్ల బాగయ్య ని ఎంపీసీస్ పోతిరెడ్డిపల్లి విజయ డైరీ సంస్థ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మెడబోయిన కుమార్ శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ వారికి శుభాకాంక్షలు తెలియయడం జరిగింది. ఎన్నికైన పాలక మండలి సభ్యులు,పెంబర్ల భాగయ్య. చైర్మన్,మెడబోయిన కనకయ్య,మెడబోయిన చంద్రం,బోకూరి బాల్ రెడ్డి,చెలకల వెంకట్ రెడ్డి,పోరెడ్డి ఆంజనేయులు,గుడెల్లి నరేష్ రెడ్డి,కత్తుల శ్రీకాంత్ రెడ్డి,పులిగిల్ల స్వామి.

# శ్రీ కనకదుర్గమ్మ ఆలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన




ప్రజాప్రతినిధి//మోతే:మోతే మండలంలోని రావిపహాడ్ గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయ పునఃనిర్మాణ పనులకు గంద్రాతి కుశలవ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఆదివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గంద్రాతి కుశలవ రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన కనకదుర్గమ్మ ఆలయాన్ని మరింత అందంగా, భక్తులకు అనుకూలంగా పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి కూడా యువకులు, పెద్దలు, రైతులు అందరూ సహకరించాలని ఈ నిరమణాన్ని కూడా కొన్ని నెలల లోనే పూర్తి చేస్తాం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాకి సురేందర్ రెడ్డి కాకి కెనడి, ఎడ్ల పద్మారావు,సోమిరెడ్డి వెంకట్ రెడ్డి,నరసయ్య,వీరాస్వామి,, గుడ్డయ్య, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు.. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఇల్లందకుంట, జూలై 5 (ప్రజా ప్రతినిధి రాజు వెన్నెల) ; ఇల్లందకుంట మండల కేంద్రంలో రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టపాసులు కాల్చి రైతులకు స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను విడతల వారీగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 67.44 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు 1.18 కోట్ల ఎకరాలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. రూ.7,135.77 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు. చిన్న, సన్నకారు రైతుల నుంచి అన్ని వర్గాల రైతులకు పారదర్శకంగా ఐదు రోజుల్లోనే పెట్టుబడి సాయం అందించడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. రైతులపై సాగు భారం తగ్గించి, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో రైతు భరోసా పథకం కీలకంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కనుమల్ల రామకృష్ణ, సీనియర్ నాయకులు గూడెపు సారంగపాణి, ఎక్కేటి సంజీవరెడ్డి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, వంగ రామకృష్ణ, గోలి కిరణ్, గుడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, కారింగుల రాజేందర్, కోరు కండ్ల శ్రీనివాస్, ముష్కే కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు మీసా రాజయ్యతో పాటు మర్రి వీరారెడ్డి, మూడెత్తుల మల్లేష్, బండి మల్లయ్య, గడ్డి శ్రీనివాస్, మూడెడ్ల రమేష్, మేడద తిరుపతిరెడ్డి, తోడేటి కిషన్, తెడ్ల బీరయ్య, మేకల సురేష్, మిట్ట మోహన్ రావు, బైరెడ్డి కొండల్ రెడ్డి, ఆరెల్లి రమేష్, ఆరే రమేష్ రెడ్డి, మంకు ఐలయ్య, జక్కు కుమార్, రేణిగుంట్ల రవీందర్, రావుల రాజబాబు, గాండ్ల వెంకట్, మారేపల్లి సుజన్ బాబు, జిల్లెల్ల జలంధర్ రెడ్డి, మేకల తిరుపతి రామ్, కృపాకర్, గోరుకుంట్ల సాంబయ్య, ఆకినపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్



మన ప్రజా ప్రతినిధి తొగుట జులై 05:మండలంలోని కాన్గల్ గ్రామ సర్పంచ్ పిట్ల సత్తయ్య కుమారుడు నగేష్, వర్షిత ల వివాహం సిద్దిపేట మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ తొగుట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డితో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పిట్ల నర్సింలు, లాచోల్ల రవి, ఉపసర్పంచ్‌లు ప్రశాంత్, శ్రీకాంత్, నాయకులు బండారు స్వామి గౌడ్, చంద స్వామి, గొడుగు ఐలయ్య, మంగ నర్సింలు, నరేందర్, మల్లేశం, వడ్డే నర్సింలు, బాలరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# వనమహోత్సవంలో భాగంగా జమ్మికుంటలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ దిలీప్



జమ్మికుంట, జూలై 5 (ప్రజాప్రతినిధి రాజు వెన్నెల) ;జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కౌన్సిలర్, ప్రతి పౌరుడు, ప్రతి మహిళ తమ నివాసాల్లో కనీసం ఒక మొక్క అయినా నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. “తల్లి జన్మనిస్తే మొక్కలు పునర్జన్మ ఇస్తాయి“ అని పేర్కొంటూ, పెరుగుతున్న జనాభాతో పాటు కాలుష్యాన్ని తగ్గించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ఖాళీ ప్రదేశాలు, గృహాల ఆవరణల్లో తప్పనిసరిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొలుగురి సురేష్, చందా రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇల్లందుల రమేష్, బొల్ల సదానందం, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,

# పెండెం దొరబాబుకు దరఖాస్తు అందజేసిన తుమ్మల శ్యాం కిషోర్



మనప్రజాప్రతినిధి//అనకాపల్లి: జనసేన పార్టీ సంస్థాగత బలోపేతానికి చేపట్టిన నిర్మాణ సారథుల కమిటీల ఏర్పాటులో భాగంగా,అనకాపల్లి పార్లమెంట్ నిర్మాణ సారథుల కమిటీ సభ్యుడు తుమ్మల శ్యాం కిషోర్ తన దరఖాస్తును అనకాపల్లిలోని పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ నిర్మాణ సారథుల అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే పెండం దొరబాబుకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల శ్యాం కిషోర్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్తకు నాయకత్వ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్మాణ సారథుల కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.సామాన్య కార్యకర్తలను సైతం నాయకులుగా తీర్చిదిద్దే దిశగా పార్టీ ముందుకు సాగడం శుభపరిణామమని పేర్కొన్నారు.కార్యకర్తలందరినీ పార్టీ నిర్మాణంలో భాగస్వాములను చేస్తూ జనసేనను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో తీసుకున్న ఈ నిర్ణయానికి అధినేత పవన్ కళ్యాణ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నీర పరిశ్రమ ఏర్పాటుకు ముమ్మర కసరత్తు




మనప్రజాప్రతినిధి//రంపచోడవరం:రాష్ట్రంలో సాంప్రదాయ గీత వృత్తిని ఆధునీకరిస్తూ, నీర ఆధారిత పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 7వ తేదీన (మంగళవారం) రంపచోడవరం సమీపంలోని పందిరిమామిడి గ్రామంలో గల హార్టికల్చర్ యూనివర్సిటీ (ఉద్యానవన విశ్వవిద్యాలయం)ని ప్రముఖ కార్పొరేషన్ల ప్రతినిధుల బృందం సందర్శించి, క్షేత్రస్థాయి పరిశీలన చేయనుంది. స్టేట్ గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి గారి ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక అధ్యయన పర్యటన ఏర్పాటయింది.ఆధునిక సాంకేతికతపై ప్రత్యేక అధ్యయనంప్రస్తుతం పందిరిమామిడి హార్టికల్చర్ యూనివర్సిటీలో నీర ఆధారిత ఉత్పత్తుల తయారీ విజయవంతంగా సాగుతోంది. అక్కడ అందుబాటులో ఉన్న ఆధునిక యంత్రాల ద్వారా నీర ఉత్పత్తులను ఎలా తయారు చేస్తున్నారు? నిల్వ సామర్థ్యం ఎలా పెంచుతున్నారు? మరియు ఇందుకు సంబంధించిన సాంకేతికత ఏమిటి? అనే విషయాలను కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్ల బృందం క్షుణ్ణంగా అధ్యయనం చేయనుంది.ముఖ్య అతిథులుఈ ఉన్నత స్థాయి అధ్యయన పర్యటనలో రాష్ట్రానికి చెందిన రెండు ప్రధాన కార్పొరేషన్ల బృందాలు పాల్గొనబోతున్నాయి.రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల బృందం.రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ మరియు డైరెక్టర్ల బృందం.కార్యక్రమ వివరాలు తేదీ: 07-07-2026 (మంగళవారం):సమయం: ఉదయం 9:00 గంటలకువేదిక.హార్టికల్చర్ యూనివర్సిటీ, పందిరిమామిడి గ్రామం, రంపచోడవరం సమీపంలో.ముఖ్య గమనిక. రాష్ట్రంలో నీర ఆధారిత పరిశ్రమల స్థాపన ద్వారా గీత కార్మికుల ఆర్థిక అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా ఈ పర్యటన సాగనుంది. కావున, గౌడ మరియు శెట్టిబలిజ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యులందరూ నిర్ణీత సమయానికి హాజరై, ఈ అధ్యయన పర్యటనను విజయవంతం చేయాల్సిందిగా నిర్వాహకులు కోరారు.

# కాళేశ్వరం ద్వారా వెంటనే నీటి పంపింగ్ చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలి
## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



జమ్మికుంట, ఇల్లందకుంట జూలై 5 (ప్రజా ప్రతినిధి రాజు వెన్నెల) : కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని ఉద్దేశపూర్వకంగా పంపింగ్ చేయడం లేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు కన్నేపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు అడ్డంకులు సృష్టించినప్పటికీ వెనక్కి తగ్గకుండా ముందుకు సాగామని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నీటి అంశం కీలకమైందని, ప్రస్తుతం సరైన వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జేకే పేర్కొన్నారు. రైతులు నీటి కోసం ఆకాశం వైపు ఎదురు చూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ప్రాజెక్టు ద్వారా నీటి పంపింగ్ చేపట్టకుండా రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు.వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని లిఫ్ట్ చేసి రిజర్వాయర్లను నింపడంతో పాటు రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, మాజీ సర్పంచ్ దిలీప్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎండీ జానీ, వొల్లాల శ్రీకాంత్, జోడు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మెలిగిరిపేట లో ఘనంగా మొహరం పండుగ ముఖ్యఅతిథిగా హాజరైన
## టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి



సదాశివపేట (మన ప్రజా ప్రతినిధి) :శుక్రవారం రోజు మిలిగిరిపేటలో మొహరం పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ పండుగ కులమతాలకు అతిథముగా జరుపుకుంటారు ఇలాంటి ఉత్సవాలు ప్రజలలో చైతన్యం తో పాటు అందరం ఒకటే అనే భావన కలుగుతుందని పేర్కొన్నారు ఈ ఉత్సవంలో ప్రజలందరూ పాల్గొన్నారు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా హుస్సేన్ భాష ఆజాద్ మౌలాలి మూర్తి జాలి పీర్లకు మొక్కులను చెల్లించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ అరూర్ సర్పంచ్ నాయి కోటి మధు సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చిరు గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ ఉప సర్పంచ్ యాదయ్య వార్డ్ మెంబర్లు మల్లారెడ్డి సంగారెడ్డి పద్మమ్మ సబీర రాములమ్మ లక్ష్మి శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజలు కుల మతాలకతీతంగా అల్లావు ఆడుతూ సంబరాలు జరుపుకున్నారు అలాగే ప్రత్యేకంగా ఎలాగుబంటు వేషాధారణ గ్రామస్తులను ఎంతో ఉత్సాహం నింపినది

# ఉపాధి- ఉద్యోగ అవకాశాల కై ఉద్యమించాలి




నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )ఉద్యోగ- ఉపాధి అవకాశాలకై యువత ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పిలుపునిచ్చారు ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో జరిగిన ఏఐవైఎఫ్ పట్టణ మరియు మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... తాము అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి ఉన్నదని కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఊడబెరికి నిరుద్యోగ సమస్యలు మరింతగా పెంచారని, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం కూడా యువతను మోసం చేసిందని ఇలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నాయని ఈ విషయాన్ని యువత గమనంలోఉంచుకొని సరైన సమయంలో సరైన రీతిలో గుణపాఠం నేర్పాలని అన్నారు. ఏఐవైఎఫ్ కార్యకర్తలు సమాజ సేవలో ముందుండాలని ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలని ఊరువాడ మొక్కలు నాటాలని, సాంప్రదాయ క్రీడలు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కొరకు కృషి చేయాలని, ఎప్పటికప్పుడు యువతను చైతన్యం చేస్తూ ముందుకు కొనసాగాలని ఇవాళ సమాజంలో యువత డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని వారిని మంచి బాట పట్టించాలని కోరారు. దేశభక్తిని అణువణువునా నింపుకొని ముందుకు కొనసాగాలని, దేశ సమైక్యత సమగ్రతకు అంకితం కావాలని సమాజంలోని మిగతా యువతకు ఏఐవైఎఫ్ లో పనిచేసే యువత ఆదర్శంగా ఉండాలని కోరారు మహాసభకు పరికె భరత్ అధ్యక్షత వహించగా... కొమ్రరాజు వెంకట్, వాడాల భాస్కర్, ఎస్ కే ఇంద్ర భాష, బత్తిని శ్రీనివాస్ గౌడ్, హజరత్ శ్రీనివాస్ సలీం పాల్గొన్నారు

# డంపింగ్ యార్డు పోరాటంలో బాగస్వాములు కండి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ ఫేజ్-1 లో జరిగిన సమావేశంలో పిలుపునిచ్చిన జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ చైర్మన్ షేక్ షావలి.డబుల్ బెడ్ రూమ్ ఫేజ్-1 లీడర్ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం.జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు తొలగింపుకై జరుగుతున్న పోరాటంలో బాగస్వాములు కావాలని జేఏసీ చైర్మెన్ షేక్ షావలి పిలుపునిచ్చారు. 2026, జూలై-5, ఆదివారం రోజు స్థానిక బండ్లగూడ, రాజీవ్ గ్రుహకల్పలో గల అహ్మద్ గూడ, డబల్ బెడ్ రూమ్ ఫేజ్-1 వద్ద డైరెక్టర్ల సమావేశాం విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. మాజీ ఉపసర్పంచ్, కమిటీ సలహాదారుడు ఆర్. నర్సింహ్మా గౌడ్, కో కన్వీనర్లు పిఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత, సీపీఐ శంకర్, సిపిఎం టి.శివన్నారాయణ, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, పిఓడబ్ల్యూ జయసుధ మరియు డబుల్ బెడ్ రూం డైరెక్టర్లు విజయ్ కుమార్ తో పాటు రమణ, సంధ్య, నాగరాజు, మక్బుల్, వెంకటేష్, షమీన,ఖదీర్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. అనంతరం అహ్మద్ గూడ 2 బి.హెచ్.కె. జవహర్ నగర్ డంపింగ్ యార్డు పోరాట కమిటీ కన్వీనర్ గా వి.విజయ్ కుమార్, మిగత 41 బ్లాకుల ప్రసిడెంట్లు పోరాట కమిటీ సభ్యులుగా కొనసాగుతారని సమావేశం తీర్మానించింది. అనంతరం డంపింగ్ యార్డును బేషరతుగా ఎత్తివేసి, శాస్త్రీయమైన పద్దతిలో కలుషితమైన భూమి, నీరు, గాలిని శుద్దిచేయాలని, ఆరోగ్య భద్రత, పరర్యవరణ పరిరక్షణ భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులో బాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, చెత్త రవాణను, దుర్వాసనలను అరికట్టాలని తదితర న్యాయమైన, ప్రజాస్వామికమైన సమస్యలతో కూడిన డిమాండ్లను సమావేశంలో ప్రవేశపెట్టి, ఏకగ్రీవంగా అమోదించారు.

# ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:బోదులబండలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న శీనన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు.. అర్చకుల వేదాశీర్వచనం భక్తులకు స్వయంగా వడ్డించి.. మహా అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రి నేలకొండపల్లి : జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కన్నుల పండువగా నిర్వహించిన ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళ వాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు.రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి పూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి

# త్రాగునీటి కోసం మహిళలు ధర్నా, రాస్తారోకో



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చిన్న శంకరం పేట్ /చేగుంట జూలై 05: చిన్న శంకరంపేట్ మండలం, మిర్జాపల్లి గ్రామం లోని రైల్వే స్టేషన్స్ సమీపంలోని ప్రజలు త్రాగునీటి కోసం, ధర్నా రాస్తారోక్ చేపట్టారు, ఆదివారం నార్సింగి- చిన్న శంకరంపేట్ ప్రధాన రహదారిపై వర్షాన్ని లెక్కచేయకుండా వర్షంలోనే ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు మిషన్ భగీరత నీరు గత నాలుగు రోజులుగా రావడం లేదని, తాగునీటి కోసం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు ఆరోపించారు ఎవరికి చెప్పిన పట్టించుకోవడంలేదని, నీటికి ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, నీటి సమస్యను పరిష్కరించే వరకు కదిలేది లేదంటూ భీష్మించుకొని కూర్చున్నారు, దీంతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి, విషయం తెలుసుకున్న సర్పంచ్ సునీత యాదగిరి,సంఘటన స్థలానికి చేరుకొని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ సహకారంతో బోరు వేయించి నీటి సమస్య తీరుస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమింప చేశారు,

# పోతిరెడ్డిపల్లి గ్రామ విజయ డైరీ సొసైటీ చైర్మన్ ను సన్మానించిన సర్పంచ్ మెడబోయిన కుమార్




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల,జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల మండలం, పోతిరెడ్డిపల్లి గ్రామం లో విజయ డెయిరీ సొసైటీ ఎన్నికల్లో సభ్యుల సమక్షం లో నూతన కొలువు దీరిన పాలక వర్గం నూతన డైరెక్టర్ లు అందరూ కల్సి ఏకగ్రీవంగా పెంబర్ల బాగయ్య ని ఎంపీసీస్ పోతిరెడ్డిపల్లి విజయ డైరీ సంస్థ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మెడబోయిన కుమార్ శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ వారికి శుభాకాంక్షలు తెలియయడం జరిగింది.ఎన్నికైన పాలక మండలి సభ్యులు,పెంబర్ల భాగయ్య.చైర్మన్,మెడబోయిన కనకయ్య,మెడబోయిన చంద్రం,బోకూరి బాల్ రెడ్డి,చెలకల వెంకట్ రెడ్డి,పోరెడ్డి ఆంజనేయులు,గుడెల్లి నరేష్ రెడ్డి,కత్తుల శ్రీకాంత్ రెడ్డి,పులిగిల్ల స్వామి

# అసంపూర్తిగా ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణ పనులు పట్టించుకోని అధికారులు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లా,చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్ర నిర్మాణ పనులు సంవత్సరం నుండి పనులు నిలిచిపోయాయని సిపిఐ సహాయ మండల కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ పనులు ప్రారంభంలో వేగవంతం చేసినప్పటికీ గత సంవత్సరం నుంచి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ఆరోగ్య ఉప కేంద్ర భవనం నిరుపయోగంగా ఉపయోగం లేకుండా ప్రారంభించక ముందే శిథిల వ్యవస్థకు చేరిందని కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. నిర్మాణం కోసం ఇరవై లక్షల రూపాయలు కేటాయించినప్పటికీ నిధులు సరిపోక నిర్మాణ పనులు నిలిచిపోయినట్లు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా గాలికి వదిలేసారని అన్నారు.ఆరోగ్య ఉప కేంద్రానికి అవసరమయ్యే నిధులు కేటాయించి అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరోగ్య ఉప కేంద్రాలు భవన నిర్మాణ పనులు ఆట కెక్కయనిఅన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య ఉప కేంద్రానికి అవసరమగు నిధులు కేటాయించి భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు.

# కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్న పోలీసులు..!






మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. జనగామ జిల్లా పెంబర్తి వద్ద ఆదివారం తీవ్ర రాజకీయ ఉద్రిక్తత నెల కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించేందు కు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్‌ను పోలీ సులు పెంబర్తి చెక్‌పోస్ట్ వద్ద భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నా రు. దీంతో అక్కడ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.హైదరాబాద్ నుంచి బయలుదేరిన కేటీఆర్ కాన్వాయ్ పెంబర్తి చేరు కోగానే పోలీసులు కేవలం కేటీఆర్ వాహనానికి మాత్రమే అనుమతి ఇస్తామని,మిగిలిన నాయకులు, కార్యకర్తల వాహనాలను ముందుకు అనుమతించబోమని స్పష్టం చేశారు.ఈ నిర్ణయంపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి.హైదరాబాద్ నుంచి బయలుదేరిన కేటీఆర్ కాన్వాయ్ జనగామ జిల్లా పెంబర్తి చెక్‌పోస్ట్ వద్దకు చేరుకోగానే పోలీసులు రోడ్డుకు అడ్డంగా బారి కేడ్లు పెట్టారు.శాంతిభద్రతల సమస్య దృష్ట్యా కేవలం కేటీఆర్ వాహ నాన్ని మాత్రమే ముందుకు అనుమతిస్తామని, ఆయన వెంట ఉన్న మిగతా నాయకులు,కార్యకర్తల వాహనాలను ఎట్టిపరిస్థితుల్లోనూ రానిచ్చేది లేదని పోలీసులు ఖరాఖండిగా చెప్పారు.దింతో కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో అనుచరులతో అక్కడికి చేరుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,పోలీసుల తీరుపై తీవ్ర తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ప్రతిపక్ష నాయకుల పర్యటనలను కూడా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం.ఒకే వాహనాన్ని అనుమతించి మిగిలిన వారిని నిలిపివేయడం అన్యాయం అంటూ పోలీసులను నిలదీశారు. దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వా దం చోటుచేసుకుంది.పోలీసులు ఆంక్షలు విధించడంతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కసారిగా బారికేడ్ల వైపు దూసుకెళ్లారు.వాటిని దాటుకుని ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులకు,కార్యకర్తలకు మధ్య తీవ్రస్థా యిలో నెట్టివేతలు,తోపులాట జరిగాయి.ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.ప్రభుత్వం ఉద్దేశపూ ర్వకంగానే పోలీసులను అడ్డం పెట్టుకుని తమ పర్యటనలను అడ్డుకుం టోందని,ప్రజాస్వామ్యబద్ధంగా వెళ్తున్న తమపై ఆంక్షలు పెట్టడం దుర్మా ర్గమని కేటీఆర్,పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.

# జనగామ జిల్లాలో అడుగడుగునా పోలీసు ఆంక్షలు..!

**-పదిహేను చోట్ల పోలీసు దిగ్బంధాన్ని ఛేదించి కన్నెపల్లి పంప్‌హౌస్‌కు చేరుకున్న కేటీఆర్**

**-పెంబర్తి నుంచి కొమ్మాల టోల్‌గేట్ వరకు హైడ్రామా..పోలీసులతో వాగ్వాదాలు**

**-ఆర్డర్స్ చూపించండి..పోలీసులను నిలదీసిన ఎమ్మెల్యే పల్లా**

**-ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులతో జిల్లావ్యాప్తంగా హైటెన్షన్ వాతావరణం**






మన ప్రజాప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి పంప్‌హౌస్ సందర్శనకు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన సందర్భంగా ఆదివారం జనగామ జిల్లా మొత్తం రాజకీయంగా హైటెన్షన్ వాతావరణాన్ని తల పించింది.ఉదయం ఐదు గంటల నుంచే పోలీసులు జిల్లావ్యాప్తంగా భారీ ఆంక్షలు అమలు చేస్తూ, జనగామ నియోజకవర్గంలోని పలు మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను,ముందస్తుగా అదుపులోకి తీసుకోవడంతో పాటు హౌస్ అరెస్టులు నిర్వహించారు.హైదరాబాద్ నుంచి బయలుదేరిన కేటీఆర్ కాన్వాయ్ జనగామ జిల్లా పెంబర్తి చెక్‌పోస్ట్‌కు చేరుకోగానే పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి కాన్వాయ్‌ను నిలిపివేశారు.కేటీఆర్ వాహనాన్ని మాత్రమే ముందుకు పంపుతామని,ఆయన వెంట ఉన్న నాయకులు,కార్యకర్తల వాహనాలను అనుమతించబోమని పోలీసులు స్పష్టం చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.కేటీఆర్‌కు స్వాగతం పలికేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చిన జనగా మ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో బీఆర్ఎస్ శ్రేణులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.తమ నాయకులను అడ్డుకుంటే రోడ్డు పైనే నిరసన చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు.అక్కడితో ఆగని పోలీసులు రఘునాథపల్లి మండలం కొమ్మాల టోల్‌గే ట్ వద్ద మరోసారి కేటీఆర్ కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. హైవేపై భారీ లారీలను అడ్డంగా నిలిపి,బారికేడ్లతో మార్గాన్ని పూర్తిగా మూసివేయ డంతో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.వెంటనే ఎమ్మెల్యే పల్లా,పోలీసు అధికారులను నిలదీస్తూ ఏ చట్టం ప్రకారం మమ్మల్ని అడ్డుకుంటున్నారు..? లిఖితపూర్వక ఆదేశాలు చూపించండి అంటూ ప్రశ్నించారు. శాంతిభద్రతల పేరుతో ప్రతిపక్ష నేతల పర్యటనలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు.ఈ క్రమంలో పోలీసులకు, పల్లా రాజేశ్వర్ రెడ్డికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.మొత్తంగా దాదాపు పదిహేను చోట్ల పోలీసులు బారికేడ్లు, చెక్‌పోస్టులు,లారీ లతో అడ్డంకులు సృష్టించడంతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయ కులు,కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేశారు.

# కాంగ్రెస్ తోనే సొంత ఇల్లు సాకారం



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.కాంగ్రెస్ పార్టీతోనే సొంత ఇల్లు నిర్మాణ సాకారం జరుగుతుందని జనగామ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.ఆదివారం చేర్యాల మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డులో నర్ర రమేష్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ ఏ ప్రభుత్వ హయాంలో సొంత ఇల్లు నిర్మాణ సహకారం జరగలేదని అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందని అన్నారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న నర్ర రజిత రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

